# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 146 | వరంగల్ | శనివారం, 21 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02




## టేబుల్ టెన్నిస్‌లో వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్‌కు కాంస్య పథకం

2

# కృత్రిమ మేధపై సెంటర్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయండి

- ఏఐ ఇంపాక్ట్ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగం
- ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** ఏఐ ఇంపాక్ట్ సమావేశం 2026లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఢిల్లీలో ప్రధాని మోదీ తోనూ సమావేశమయ్యారు. కృత్రిమ మేదపై వార్ రూమ్ ను హైదరాబాదులో ఏర్పాటు చేయాలన్నారు. నేషనల్ కౌన్సిలింగ్ ను నీతి అయోగ్ తరహాలో నెలకొల్పాలన్నారు. దుర్వినియోగం తో పాటు దాని వల్ల కలిగే నష్టాల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా చర్యలు చేపట్టాలన్నారు సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, జాతీయ భద్రత కోసం AIని ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విధానంలో పరుగు ఇప్పటికే మొదలైందని కొన్ని దేశాలు కంపెనీలు వ్యక్తులు ముందడుగు కూడా వేశారన్నారు. సేవ విప్లవంలో సాఫ్ట్వేర్ టెలికాం రంగాల్లో తమ వంతులు పాత్ర పోషించగలుగుతున్నాయన్నారు. పలు కీలక సమస్యలపై సీఎం ప్రధానితో ప్రస్తావించారు. డిజిటల్ పరిపాలన విధానంలో రోల్ మోడల్ గా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు ఇంపాక్ట్ సమావేశంలో తెలిపారు. స్వీడన్ బృందం ప్రతినిధులతో ఆయన సమావేశమై మాట్లాడారు. AI, క్వాంటం కంప్యూటర్ ఇన్ బ్లాక్ చైన్ లాంటి అత్యధిక పరిజ్ఞానాలను సామాన్యుడికి చేరవేసి డిజిటల్ పరిపాలనలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని పనిచేస్తున్నామని వెల్లడించారు.



వ్యవసాయ యంత్రీకరణకు కేంద్ర, రాష్ట్ర

## ప్రభుత్వాలు ప్రోత్సాహం

- 50శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలు
- పంపిణీలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

2


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



పాలకుర్తి వాణి
2
epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | శనివారం, 21 ఫిబ్రవరి 2026

## మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు

■ **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ, పాలకుర్తి వాణి : జిల్లాలోని మీడియా ప్రతినిధులకు 202628 సంవత్సరాలకు కొత్త అక్రిడేషన్ ల జారీకు నూతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీలో సభ్యత్వం పొందేందుకు జిఓ 252 ప్రకారం జిల్లాలోని మీడియా అసోసియేషన్లు, సంఘాలు తమ ప్రతినిధి పేరును లెటర్ ప్యాడ్ పై రాసి ఫిబ్రవరి 23 వ తేదీ ఉదయం 11 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

1. బిగ్ తెలుగు డైలీ నుండి ఒక ప్రతినిధి.
2. ఉర్దూ డైలీ నుండి ఒక ప్రతినిధి
3. మీడియం డైలీ నుండి ఒక ప్రతినిధి
4. స్మాల్ డైలీ నుండి ఒక ప్రతినిధి
5. ఎలక్ట్రానిక్ మీడియా నుండి ఒక ప్రతినిధి
6. వీడియో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి
7. ఫోటో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి.

పై సూచించిన ప్రతినిధులు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 లోని రూల్ 3, సబ్ రూల్ 1(సి) ప్రకారం ఫుల్ టైం జర్నలిస్ట్ అయి ఉండాలి. అదే విధంగా బిగ్ డైలీ ప్రతినిధి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధికి 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, మిగిలిన ప్రతినిధులకు కనీసం 5 సంవత్సరాల మీడియా రంగంలో అనుభవం కలిగి ఉండాలి. నిబంధనల ప్రకారం జిల్లాలోని అసోసియేషన్ లు, సంఘాలు తమ ప్రతినిధుల పేర్లను ఫిబ్రవరి, 23 ఉదయం 11 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి, జనగాం కార్యాలయంలో అందజేయాలని సూచించారు. గడువు తర్వాత వచ్చిన ఎలాంటి ప్రతిపాదనలు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించబడవని తెలియజేశారు.



## వ్యవసాయ యంత్రీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం

■ **50శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలు**
■ **పంపిణీలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి**

**జనగామ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి వాణి:** స్టేషన్ ఘనపూర్ లోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 5 మండలాల నుండి 30 మంది లబ్ధిదారులకు సబ్సిడీపై రోటవెటర్స్, బేయిలర్స్ వంటి వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు పంపిణి చేశారు. అలాగే డిఆర్ డిఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు సబ్సిడీపై అందించిన చేపల విక్రయ మొబైల్ వ్యాన్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ.. ప్రస్తుతం వ్యవసాయం లాభసాటిగా ఉండడం లేదని, వ్యవసాయ పెట్టుబడి భారం అవుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ పనులకు యంత్రికరణ చేసేందుకు ప్రోత్సహం అందిస్తోందని తెలిపారు. వ్యవసాయ యంత్రికరణకు 50శాతం సబ్సిడీతో పనిముట్లను ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ.. మొత్తం జిల్లాలో 3వేల 320 యూనిట్లు మంజూరు అయ్యాయని, అందులో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే 1600 యూనిట్లు గాను 30 యూనిట్లు పంపిణి చేసుకుంటున్నామని తెలిపారు. మార్చి లోపు సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డిడి కట్టిన 15రోజులలో పనిముట్లు అందుతాయని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ , ఆర్డీఓ వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, డిఆర్ డిఏ పీడీ వాసంతి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ వినయ్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, జవివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టేబుల్ టెన్నిస్‌లో వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్‌కు కాంస్య పథకం

**వరంగల్, పాలకుర్తి వాణి : సైబరాబాద్ కమీషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాల్గవ రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ సత్తచాటారు. టేబుల్ టెన్నిస్ గెజిటెడ్ అధికారుల విభాగంలో పోలీస్ కమిషనర్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.**





## బ్యాడ్మింటన్‌లో వరంగల్ ఏసీపీల జోడీకి స్వర్ణం

**హనుమకొండ, పాలకుర్తి వాణి :** సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరుగుతున్న 4వ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో వరంగల్ అధికారులు సత్తా చాటారు. 55 ఏళ్ల గెజిటెడ్ అధికారుల బ్యాడ్మింటన్ విభాగంలో వరంగల్ కమిషనరేట్ కు చెందిన ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్ జోడీ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. కోర్టులో పదునైన ఆటతీరుతో ప్రత్యర్థులను చిత్తు చేసి ప్రథమ స్థానంలో నిలిచారు.



## మల్లికార్జున్ రెడ్డికి ఝాన్సీరెడ్డి పరామర్శ

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** సాక్షి తెలంగాణ స్టేట్ బ్యూరో కల్వల మల్లికార్జున్ రెడ్డి మాతృమూర్తి మధురమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ , పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వారి స్వగ్రామం ముత్తారంకు వెళ్లి మల్లికార్జున్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యం చెప్పి సంతాపం వ్యక్తం చేశారు. కొంతసేపు వారితో ముచ్చటిస్తూ మధురమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ఈనెల 23న సేవాలాల్ జయంతి

### స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈనెల 23న పాలకుర్తిలో అధికారికంగా నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న గిరిజనులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల విజయవంతం కోసం గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులతో కలిసి డిఆర్ డిఓ పిడి వసంతతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ.. జయంతి వేడుకలకు నియోజకవర్గంలోని గిరిజన ప్రజాప్రతినిధులందరికీ సమాచారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. 3000 గిరిజనులతో జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరం సేవాలాల్ ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. తహసీల్దార్ సూత్రం సరస్వతి,



పాలకుర్తి ఎంపీడీవో వర్కల వేదవతి, గిరిజన నాయకులు ధారావత్ సురేష్ నాయక్, లావుడియా భాస్కర్ నాయక్ లతోపాటు సర్పంచులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341